నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 సంచిక: 322 | శుక్రవారం, 17 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 వెల : 3/-






స్పెషల్ స్టోరీ

# పార్లమెంట్‌లో.. పెత్తనం!

## డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ముప్పు

అసలు డీలిమిటేషన్ అంటే ఏంటి? | దీంతో ఏం జరుగుతుంది? | రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

- కేటీఆర్ పోరాటానికి ఎందుకు పిలుపునిచ్చారు
- స్టాలిన్ ఆందోళనకు కారణాలేంటి?
- అప్పట్లోనే ఎందుకు నిలిపేశారు
- రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ

దేశంలో జనాభా మార్పులను పరిగణలోకి తీసుకుని లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను తిరిగి నిర్ణయించే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు. ప్రతి ప్రాంతంలో జనాభా సమానంగా ఉండేలా సీట్లు కేటాయించడం దీని ప్రధాన లక్ష్యం.. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ సీట్లను కూడా ఈ ప్రక్రియలోనే నిర్ణయిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82, 170 ప్రకారం ప్రతి జనగణన తర్వాత ఈ ప్రక్రియ జరుగుతుంది. సింపుల్‌గా చెప్పాలంటే.. ప్రతి ఓటుకు సమాన విలువ ఉండేలా రాజకీయ ప్రాతినిధ్యాన్ని సర్దుబాటు చేయడమే డీలిమిటేషన్. వాస్తవ తెలంగాణ:

### దేశంలో డీలిమిటేషన్ నాలుగు ప్రధాన దశల్లో జరిగింది

1) 1952 – మొదటి సార్వత్రిక ఎన్నికల ముందు (1951 జనాభా అధారం)

2) 1963 – రెండోసారి సరిహద్దుల మార్పులు

3) 1973 – సీట్ల సంఖ్య 545కు పెరిగింది

4) 2002 – 2001 జనాభా ఆధారంగా సరిహద్దుల మార్పు (సీట్ల సంఖ్య మార్చలేదు)

### మోడల్ 1 ప్రకారం

50% సీట్లు.. జీడీపీ, ఆర్థిక పనితీరు ఆధారంగా, 50% జనాభా ఆధారంగా కేటాయించాలి.

### మోడల్ 2లో

40% జనాభా, 40% ఆర్థిక పనితీరు, 20% సమాఖ్య సమతుల్యత ఆధారంగా నిర్ణయించాలి.

### దేశ సమతుల్యత కాపాడేలా..

ఈ విధానంతో అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు న్యాయం, చిన్న రాష్ట్రాలకు రక్షణ, దేశ సమతుల్యత కాపాడే అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద డీలిమిటేషన్ అనేది కేవలం సీట్ల పునర్విభజన మాత్రమే కాదు దేశ రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేసే కీలక నిర్ణయం. జనాభా ఆధారంగా సీట్లు పెంచాలా? లేక అభివృద్ధి, ఆర్థిక పనితీరు కూడా పరిగణలోకి తీసుకోవాలా? అనే ప్రశ్నపై ఇప్పుడు పెద్ద చర్చ జరుగుతోంది. దక్షిణాది రాష్ట్రాలు సమాన న్యాయం కోరుతుంటే, కేంద్రం సమగ్ర విధానం అవసరం అని చెబుతోంది. 2026 తర్వాత జరిగే డీలిమిటేషన్ ఈ వివాదానికి ఎలా తెర దించుతుందో చూడాలి.



### కేసీఆర్ నాయకత్వంలో భారీ ఉద్యమం..

డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే గులాబీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో తిరుగుబాటు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. డీలిమిటేషన్‌పై కేంద్రం చెప్పింది ఒకటి.. నేటి నుంచి జరిగే లోక్‌సభ సమావేశాల్లో పెట్టే బిల్లు మరోటి అని, ఈ బిల్లులో 50% సీట్ల పెంపు లేనే లేదని విమర్శించారు. ఆనాడు 2014లో డీలిమిటేషన్ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోనే ఉన్నదని, దాన్ని తుంగలో తొక్కిందే బీజేపీ అని మండిపడ్డారు. వాస్తవ తెలంగాణ:

### రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విధానంపై గట్టిగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆయన వాదన ప్రకారం జనాభా ఆధారంగా సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా బలహీనపడతాయి. కుటుంబ నియంత్రణ అమలు చేసిన రాష్ట్రాలకు ఇది శిక్షలా మారుతుంది. ఉత్తరాది రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యం పెరుగుతుంది. ప్రతి రాష్ట్రానికి 50% సీట్లు పెంచే ప్రతిపాదన వల్ల పెద్ద రాష్ట్రాలకే ఎక్కువ లాభం జరుగుతుందని అంటున్నారు. ఉత్తర–దక్షిణ మధ్య అంతరం మరింత పెరుగుతుందని తెలిపారు. ఇందుకుగాను రేవంత్ రెడ్డి హైబ్రిడ్ మోడల్స్‌ను ప్రతిపాదించారు.



### మరి అప్పట్లో ఎందుకు ఆపేశారు..

1976లో తీసుకొచ్చిన 42వ రాజ్యాంగ సవరణతో సీట్ల పెంపును తాత్కాలికంగా నిలిపివేశారు. ఆ తర్వాత 84వ సవరణతో 2026 వరకు ఈ ఫ్రీజ్‌ను కొనసాగించారు. డీలిమిటేషన్ నిలిపివేయడానికి ప్రధాన కారణం జనాభా నియంత్రణకు ప్రోత్సాహం ఇవ్వడం. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణలో ముందంజలో ఉన్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా వేగంగా పెరిగింది. జనాభా ఆధారంగా సీట్లు పెంచితే అధిక జనాభా ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ ప్రాతినిధ్యం వస్తుంది. ఈ అసమానతను తగ్గించేందుకు 1971 జనాభా లెక్కల ఆధారంగానే సీట్లను స్థిరపరిచారు. అందుకే ప్రస్తుతం కూడా లోక్‌సభలో 543 సీట్లు కొనసాగుతున్నాయి.

### కొత్త డీలిమిటేషన్‌తో ఏం మారుతుంది?

2026 తర్వాత జరిగే డీలిమిటేషన్ దేశ రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చే అవకాశం ఉంది. అంచనాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి 128 సీట్లు, బీహార్‌లో 40 నుంచి 70 సీట్లు, తెలంగాణలో 17 నుంచి 20 సీట్లు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుంచి 28కి పెరుగుతాయి. అలాగే తమిళనాడులో 39గా ఉన్న సీట్ల సంఖ్య 41కి చేరుతుంది. కేరళలో 20 నుంచి 19కి తగ్గే అవకాశం ఉంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలకు భారీగా సీట్లు పెరుగుతాయి. జనాభా నియంత్రించిన రాష్ట్రాలకు తక్కువ లాభం లేదా నష్టం కూడా ఉండొచ్చు.



### నల్లజెండా ఎగరేసి స్టాలిన్ నిరసన..

డీలిమిటేషన్‌పై కేంద్రం తీరును తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా తప్పుపట్టారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుత గురువారం పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టనున్న 'నియోజకవర్గాల పునర్విభజన బిల్లు'కు వ్యతిరేకంగా నమక్కల్‌లో నల్ల జెండాను ఎగురవేసి నిరసన తెలిపారు. సదరు బిల్లు ప్రతిని దహనం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ప్రతిపాదించిన చట్టాన్ని నల్ల చట్టంగా అభివర్ణించారు. వాస్తవ తెలంగాణ:

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం -- మండల సభల ప్రధాన ఉద్దేశం మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (అంజనేయులు )**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెదక్ జిల్లా కొల్చారం మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తానిల్దార్ శ్రీనివాసాచారి ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, ఎంపీడీవో, రఫీక్ ఉన్నిసా బేగం సర్పంచ్ ఙ. శేఖర్,.వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# తారాడిగ్రీ కళాశాలలోజాబ్ మేళాకు అపూర్వ స్పందన







**నదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కళాశాల టీ.ఎస్.కే.సి.టాస్క్ మరియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కోవలంట్ లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ సహకారముతో నిర్వహించబడిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాలలో కోవలంట్ లాబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో నిర్వహించబడిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని, ఈ జాబ్ మేళాకు 80 పైగా నిరుద్యోగ యువత అటెండ్ కావడం జరిగిందని, అందులో 35 మంది సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపినారు. విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఉద్దేశంతో వివిధ సంస్థల సహకారముతో జాబ్ మేళాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో తమ కళాశాల విద్యార్థులతో పాటు బయటి వారికి కూడా అవకాశాలను కల్పించడం జరుగుతుందని తెలిపినారు. భవిష్యత్తులో వివిధ సంస్థల సహకారంతో మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించడానికి జాబ్ మేళాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. తెలంగాణలోనే పది ఉన్నతమైన కళాశాలలో తారా కళాశాల ఒకటని, ఈ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించడానికి వివిధ సంస్థల సహకారముతో జాబ్ మేళాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమములో ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వినోద్, టి.ఎస్. కే.సి. కన్వీనర్ డాక్టర్ సుచిత్ర సింగ్ ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వాణి టాస్క్ అధికారులు శ్రీనివాస్ మానస్ కోవలంట్ లాబరేటరీ అధికారులు మహేష్ రెడ్డి అరుణ్ పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20 దరువు జాతరను విజయవంతం చేయండి -: మంత్రి జూపల్లి కృష్ణారావు

**కూకట్ పల్లి ఏప్రిల్ 16 (వాస్తవ తెలంగాణ )** దరువు తెలంగాణ సాంస్కృతిక చైతన్య వేదిక ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఏప్రిల్ 20 తారీఖున రవీంద్రబారతి లో జరిగే దరువు జాతరను వేలాదిగా కళాకారులు తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా టూరిజం మరియు భాషా సాంస్కృతిక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో దరువు కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దరువు వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న దరువు రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు కాజా పాషా తదితరులు పాల్గొన్నారు.



# చుక్కన్నగారి వెంకట్ రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి...



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )** హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు చుక్కన్నగారి. శ్రీనివాస్ రెడ్డి తండ్రి చుక్కన్నగారి వెంకట్ రెడ్డి బుధవారం మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి గురువారం బ్యాతోల్ గ్రామానికి చేరుకుని శ్రీనివాస్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి మనోధైర్యం కల్పించారు.రెండు నెలల క్రితమే శ్రీనివాస్ రెడ్డి తల్లి లలిత మృతి చెందగా,ఇప్పుడు తండ్రి కూడా మృతి చెందడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై తమ సంతాపాన్ని తెలియజేశారు.వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, మాజీ సర్పంచ్,యామి రెడ్డి, నాయకులు కొంపల్లి సుభాష్ రెడ్డి, కిష్టయ్య, యాదగిరి,తదితరులు ఉన్నారు.

# సదాశివపేట పట్టణ ప్రజల తాగునీటి సమస్యలపై జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష



**నదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ లు మున్సిపల్ కమిషనర్ మిషన్ భగీరథ పబ్లిక్ హెల్త్ అధికారులతో వివరంగా సమీక్షించిన జగ్గారెడ్డి, నిర్మల సదాశివపేట పట్టణంలోని ప్రతీ ఇంటికి రోజూ గంటన్నర పాటు మంచినీళ్లు సరఫరా చేసేలా ప్రణాళిక సింగూరు డ్యామ్ నుండి నేరుగా ఇంటింటికి మంజీర నీళ్లు అందేలా ఇంటెక్ వేల్ ఫిల్టర్ బెడ్ ట్యాంకులు కొత్త పైపులైన్ల నిర్మాణంసదాశివపేటకు ప్రతిరోజూ గంటన్నర నీళ్లు ఇవ్వాలంటే రూ.135 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదనలు సిద్ధం చేసిన ఇంజనీరింగ్ అధికారులు60 వేల జనాభాకు ప్రతిరోజూ 21 లక్షల గ్యాలెన్ల మంచినీళ్లు అవసరం కాగా కొత్తగా నిర్మించే వాటర్ స్కీమ్ లో 52 లక్షల గ్యాలెన్ల నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పిన ఇంజనీర్లు50 సంవత్సరాల వరకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుచూపుతో ఈ స్కీమ్ ఉండాలని సూచించిన జగ్గారెడ్డి ఈనెల 17న వాటర్ ప్రాజెక్టు గురించి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించాలన్న జగ్గారెడ్డి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్ల అభిప్రాయాలు, వారి వార్డుల్లో సమస్యలను నమోదు చేసుకోవాలని సూచన ఎల్ఈనెల 18వ తేదీన ఎంపీ, ఎమ్మెల్యేలను వ్యక్తిగతంగా కలిసి వారి అభిప్రాయాలు సైతం తీసుకోండి చివరగా ఈనెల 19న సదాశివపేట ప్రజల ఎల్ అభిప్రాయాలను సేకరించి ఏవైనా మార్పులు,చేర్పులు ఉంటే పరిశీలించండిఅదేరోజు రాత్రి ఫైనల్ రిపోర్టు ను నాకు నిర్మలకు అందిస్తే మరుసటి రోజు సీఎం రేవంత్ రెడ్డికి ఇస్తానని పేర్కొన్న జగ్గారెడ్డి ప్రాజెక్టు విలువ రూ.135 కోట్లు అంచనా వేసినప్పటికీ . ప్రజాభిప్రాయం ఆధారంగా ఆ విలువ పెరిగినా ఇబ్బంది లేదని సూచించిన జగ్గారెడ్డి, నిర్మల ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు అత్యవసరమైనందున ముందుగా తాగునీటి సమస్య పరిష్కరించి ఆ తర్వాత పేదలకు ప్లాట్లు వార్డుకు రూ.8 కోట్ల చొప్పున అభివృద్ధి నిధుల గురించి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం.వాటర్ స్కీమ్ కు ఆమోదం రాగానే టెండర్లు పిలిచి రెండేళ్లలో పనులన్నీ పూర్తి చేస్తాం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాసరావు





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో “అరైవ్ అలైవ్” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు .ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశంలో రోజుకు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతుండగా, గత సంవత్సరం దేశవ్యాప్తంగా సుమారు 1.7 లక్షల మంది ప్రాణాలు కోల్పోయి, మరో 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు.మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది మృతి చెందగా, 631 మంది గాయపడ్డారని వివరించారు. ఈ గణాంకాల ప్రకారం జిల్లాలో ప్రతి రోజు ఎక్కడో ఒకచోట ఒకరు రోడ్డు ప్రమాదానికి బలవుతున్నారని చెప్పారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాకుండా, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ, కన్నీరు దాగి ఉందని అన్నారు.జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని వెల్లడించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కఠినంగా హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు రైడర్, పిలియన్ ఇద్దరూ ISI ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా వైద్యుడు సీపీఆర్ (CPR) ఎప్పుడు చేయాలి, ఎలా చేయాలి అనే అంశాలను ప్రదర్శనతో వివరించారు. అలాగే డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి వెంకట స్వామి, డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, సందీప్ రెడ్డి, జార్జ్, మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఓటర్ కార్డుమరియు అబ్బా కార్డు పంపిని




**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /** .సురేష్ సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఉచితంగా ఓటర్ కార్డు దరఖాస్తు మచ్చ బొల్లారం లో సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి ఉచితంగా ఈ శ్రం కార్డ్ ఆబా కార్డ్ లేబర్ కార్డు మరియు క్రొత్త ఓటర్ కార్డ్ దరఖాస్తు చేసి కార్డ్స్ పంపిణీ చేయుచున్నారు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తున్నామని మన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలేమున్న తెలుసుకొని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఢిల్లీ పరమేష్ మధుసూదన్ రెడ్డి సీనియర్ నాయకురాలు రసమన సులోచన గారు. ఢిల్లీ పరమేష్. శ్రీనివాస్. శారద వంశీ పాల్గొన్నారు.

# జన్మదిన సందర్భంగా డిజేబుల్ పర్సన్స్ ఆశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ




**కూకట్ పల్లి ఏప్రిల్ 16 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి పాత్రికేయులు ,సామాజిక వేత తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల పరిరక్షణ సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నిమ్మగాళ్ల అర్జున్ జన్మదిన సందర్భంగా షాపూర్ నగర్, హెచ్ ఎమ్ టీ కాలనీ నిర్మాణ్ డిజేబుల్ పర్సన్స్ ఆశ్రమంలో గురువారం నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి యోగక్షేమాలు తెలుసుకొని ఆశ్రమంలో వారి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోమగల్ల మోజస్, నల్లోల రాము, మరియు పోనల్ల నాగరాజ్ పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలు విజ్ఞాన నిధులు







**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ విద్యార్థులు ఎకో-క్లబ్, ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు. ఈ క్షేత్ర పర్యటన సిద్దిపేట పట్టణంలోని వ్యర్థ పదార్థాల పునర్వ్యవస్థరీకరణ జరుగుతున్న ప్రదేశాలైన బుస్సాపూర్,స్వచ్ఛబడి, డీర్సిని సందర్శించారు. వ్యర్థ పదార్థాల పునర్వ్యవస్థరీకరణ జరుగుతున్న ప్రదేశమైన బుస్సాపూర్ లోని తడి, వ్యర్థ పదార్థాల నిర్వహణ చేసే విధానం మరియు వాటి నుండి కంపోస్టు ఎరువులు తయారు చేసే విధానం మరియు మీథేన్ గాస్ ఉత్పత్తి గురించి ఇంజనీర్ అన్వేష్ వివరించారు. అనంతరం సిద్దిపేట హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల డీర్సిసి సెంటర్లో ఎన్ని రకాలైన వ్యర్థ పదార్థాలు ఉంటాయి, వాటిని ఏ విధంగా వేరు చేయాలి, ఏ విధంగా వాటిని రీసైకిల్ చేయాలో మరియు ప్లాస్టిక్ వేరు చేసే విధానం గురించి ప్రశాంత్ విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా సిద్దిపేటకు తలమానికంగా ఉన్న స్వచ్ఛ బడి ని సందర్శించి, ఏ విధంగా పట్టణము నుండి గృహ సంబంధమైన వ్యర్థపదార్థాలను సేకరిస్తున్నారు, ఆ వ్యర్థ పదార్థాలను ఇష్టం వచ్చిన రీతిలో రోడ్డు పక్కన, కాళీ ప్రదేశాలలో పడేయడం వలన ఎక్కువగా చెత్త పేరు కొనిపోయి పట్టణం మురికిగా తయారవుతుందని, అలా జరగకుండా ఉండడం కోసం గృహాల నుండి వారంలో నాలుగు రోజులపాటు తడి, వ్యర్థ పదార్థాలను రెండు రోజులు ఘన, విషపూరిత వ్యర్థ పదార్థాలను సేకరించి వాటిని వేరు చేసే విధానం, వాటి నుండి వచ్చిన వ్యర్థ పదార్థాల నుండి వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానంపై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వచ్ఛబడి నిర్వాహకురాలు 39వ వార్డు కౌన్సిలర్ దీప్తి నాగరాజు గారు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులు వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా జ్ఞానాన్ని పొందారు. మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సిద్దిపేట పట్టణానికి వచ్చి వ్యర్థ పదార్థాల నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడమే కాకుండా తమ గ్రామాలలో ఆ విధంగా తడి,పొడి, విషపూరిత వ్యర్థ పదార్థాలను ఏ విధంగా వేరు చేయాలో గ్రామ ప్రజలకు తెలియజేయాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే హుస్సేన్ విద్యార్థులకు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ఎకో క్లబ్ కన్వీనర్ మురళి వర్దెల్లి వారికి సహకరించిన డాక్టర్ శ్రీలత, డాక్టర్ వేణుగోపాల్ రావు మరియు పాల్గొన్న 38 విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎకో-క్లబ్ కన్వీనర్ మురళి వర్దెల్లి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి క్షేత్ర పర్యటన చేయడం ద్వారా పర్యావరణ కాలుష్యం జరగకుండా ఏ విధంగా నివారించవచ్చు, అదేవిధంగా ఏ విధంగా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని ఇలాంటి పర్యావరణ సహితమైన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనడము వలన చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాల వలన క్లాస్ రూమ్ కంటే ఎక్కువ అనుభవం వచ్చిందని విద్యార్థులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి ఏప్రిల్ 16 (వాస్తవ తెలంగాణ )**కూకట్ పల్లి నియోజక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీలో జరిగే ఏ నియామకములోనైనా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఇటీవల ఎంపిక చేశారు . ఇందులో పదవులు పొందిన వారందరినీ గురువారం కూకట్ పల్లి పార్టీ కార్యాలయంలో సన్మానించారు ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారిని అభినందించారు. ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలని సూచించారు పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు ముందు ఉండాలని సూచించారు దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రధాని మోడీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎన్ ఎస్ యు ఐ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్ పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

# అనాథలైన చిన్నారులకు చిమ్ముల అండ

- దుర్గేష్ కుటుంబానికి తోడుగా గోవర్ధన్ రెడ్డి
- ఆడబిడ్డల పేరిట రూ.50 వేల డిపాజిట్
- తక్షణ సాయం.. కుటుంబానికి పరామర్శ



**గుమ్మడిదల ,వాస్తవ తెలంగాణ న్యూస్:** ఇంటి పెద్దను కోల్పోయి కష్టాల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్థిక సహాయం అందించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని చాకలి దుర్గేష్ అకాల మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న గోవర్ధన్ రెడ్డి గురువారం మృతుడి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. దుర్గేష్ కుమార్తెలైన ప్రవళిక, లిఖితల పేరిట ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున పోస్టాఫీసులో డిపాజిట్ చేయిస్తానని హామీ ఇచ్చారు.తక్షణ అవసరాల కోసం నగదు సాయం అందజేసి, భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, నాయకులు వెంకట్రాంరెడ్డి, రమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కర్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి ఏప్రిల్ 16 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి నియోజకవర్గం లో మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు . గురువారం దయర్గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు ఎమ్మెల్యే సొంత నిధులతో వారికి కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖార్డ్ సంస్థ చైర్మన్ సుమన్ ,మధులత దంపతులు సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ తులసీరావ్ , సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కైతలాపూర్ డపింగ్ యార్డులో గుర్తుతెలియని మృతదేహం



**కూకట్ పల్లి ఏప్రిల్ 16 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కైతలాపూర్ డంపింగ్ యార్డ్ లో గుర్తుతెలియని మృతదేహం కూకట్ పల్లి ఎస్ హెచ్ ఓ కె వి సుబ్బారావు తెలిపిన వివరాలు ప్రకారం కైతలాపూర్ దంపింగ్ యార్డ్ చెత్త కుప్పలో బుధవారం సాయంత్రం 45-50 వయసు కలిగిన గుర్తు తెలియని మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైంది. నరసింహా అనే వ్యక్తి డయల్ 100 కు సమాచారం ఇవ్వడంతో కూకట్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కంటోన్మెంట్ వార్డ్ 7 లోని సోషల్ వర్కర్ నాగనూర్ విశ్వసనాధం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /** .కంటోన్మెంట్ ప్రాతం లో ని పెద్ద కామేలా లో నివసించే సీనియర్ రాజకీయ నాయకుడు. సోషల్ వర్కర్. విశ్వనాధం జన్మదిన. వేడుకలు ఆత్మీయుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయన జన్మదిన పురస్కరించుకొని. స్థానికులు మాట్లాడుతూ ఎవరికైనా ఎప్పుడైనా సహాయం. నేనున్నా అని అందరికీ ముందు ఉంటాడని. స్థానికులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. నిండు నూరేళ్లు ఇంకా అష్టఆరోగ్యం ప్రసాధించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. ఎమ్మార్పీఎస్ నాయకుడు శ్రీ కిషన్.. ఎస్ శ్రీనివాస్. నరసింహ. మహేందర్.రాము. రఘు. చందు. సంతు. శ్రీకాంత్ మరియు సంజయ్ పాల్గొన్నారు.

## తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

### సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో చలివేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఇప్ప పెంటరెడ్డి




**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**గత 15 సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేస్తూ బాటసారులకు బాసటగా నిలుస్తున్న పోతురాజు సుధాకర్కానుకుంట గ్రామంలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న బస్ స్టాప్ దగ్గర ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కీడశే పోతురాజు బాలనర్సయ్య ఉ నర్సమ్మ గారి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన పోతురాజు సుధాకర్ సర్పంచ్ ఇప్ప పెంటారెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు,దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మరియు ప్రజలు ఎండ తీవ్రతలో ఇబ్బంది పడకుండా దాహార్తిని తీర్చడం అభినందనీయం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాషా రెవెన్యూ విఆర్ఓ సంతోష్, వార్డు సభ్యులు ఎర్రోళ్ల శంకర్,తుడుం ప్రభాకర్,గ్రామ నాయకులు కుమ్మరి వెంకటేష్, భార్గవ చారి, విశాల్ గౌడ్, శ్రీశైలం,సాకలి మురళి,రమేష్, పోచయ్య గ్రామ పెద్దలు శంకరయ్య,బాలరమ్, గ్రామ యువకులు నాగరాజు, ప్రభాకర్,సాయి, నరేష్ కుమార్, దానియేలు తదితరులు పాల్గొన్నారు

## వాస్తు జ్యోతిష్య శాస్త్రంలో శంకర్ బాబుకు వాస్తు జ్యోతిష్య రత్నా అవార్డ్ ప్రధానం..

**ఆనందం తో అభినందనలు తెలియజేనా నీషన్ శంకర్..**



**కంటోన్మెంట్ వాస్తవ తెలంగాణ న్యూస్/** హైదరాబాద్ కంటోన్మెంట్ ప్రముఖ వాస్తు జ్యోతిష్య శాస్త్రం అవపోసన పట్టినాడి.శంకర్ బాబుకి తెలంగాణ బాబు జగజ్జీవన్ రామ్ మరియు బాబాసాహెబ్ అంబేత్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వాస్తు జ్యోతిష్య రత్న అవార్డు ప్రధానం చేశారు. అందుకు శ్రీ శ్రీ గోపాల్ దాస్ భజన మండలి కి కళాసుమాంజలితో ఆనందం వ్యక్తం చేశారు. శ్రీ గోపాల్ దాస్ భజన మండలి భక్తబృందం మరియు తోటి మిత్రుడు సురేందర్ కి దళిత రత్న అవార్డు ప్రధానం చేసినందుకు నిషని శంకర్ ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో సురేందర్,రమేష్,నరహరి, రాంబాబు, కిషోర్, సుదర్శన్ బాబు, మార్ కొండయ్య, నర్సింగ్ రావు, డోలక్ విజయ్,విశాల్,దేవరాజ్, టెక్కీ తదితరులు ఆనందం వ్యక్తం చేస్తూ,అభినందనలు తెలియజేసారు.

## కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేటలో న్యూరోసర్జరీలో కోబోటిక్ మైక్రోస్కోప్ ప్రారంభం



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /**.బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్లో అత్యాధునిక జైస్ కినెవో 900 రోబోటిక్ మైక్రోస్కోప్‌ను ప్రవేశపెట్టి, ఖచ్చితత్వంపై ఆధారపడి జరిగే న్యూరోసర్జరీలో ఒక కీలక ముందడుగు వేసింది. ఈ ఆధునిక సాంకేతికతతో క్లిష్టమైన మెదడు మరియు వెన్నెముక శస్త్రచికిత్సల్లో భద్రత, ఖచ్చితత్వం మరియు ఫలితాలను మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం ఇలాంటి ఆధునిక రోబోటిక్ మైక్రోస్కోప్ దేశవ్యాప్తంగా కొద్ది కేంద్రాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కినెవో 900 రోబోటిక్స్, హై-డెఫినిషన్ ఇమేజింగ్ మరియు స్మార్ట్ ఫీచర్లను సమన్వయం చేసి, క్లిష్టమైన శస్త్రచికిత్సల సమయంలో శస్త్రచికిత్స నిపుణులకు మద్దతు ఇస్తుంది. "కోబోటిక్స్" (సహకార రోబోటిక్స్)గా పిలువబడే ఈ విధానం ద్వారా వైద్యులు మరింత ఖచ్చితత్వంతో మరియు నమ్మకంతో శస్త్రచికిత్సలు నిర్వహించగలుగుతున్నారు. గురువారం బేగంపేటలోని కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించాలనే తన నిబద్ధతను మరోసారి నిరూపించింది. న్యూరోసర్జరీలో కోబోటిక్ మైక్రోస్కోప్‌ను డా. ఎ.వి. గురవ రెడ్డి గారు (చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, చైర్మన్ -- సన్‌షైన్ బోన్ ఉ జాయింట్ ఇనిస్టిట్యూట్, మేనేజింగ్ డైరెక్టర్ -- కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్) ప్రారంభించారు. పాయింట్‌లాక్ మరియు పొజిషన్ మెమొరీ వంటి ఫీచర్లు సున్నితమైన శస్త్రచికిత్స ప్రాంతాలపై స్థిరమైన ఫోకస్‌ను కొనసాగించడంలో సహాయపడతాయి, రోబోటిక్ ఆర్మ్ మృదువైన, స్థిరమైన కదలికలను అందించి, చిన్న మరియు సున్నిత ప్రాంతాల్లో కూడా సమర్థవంతంగా పని చేయడానికి సహకరిస్తుంది, దీర్ఘకాలిక శస్త్రచికిత్సల సమయంలో వైద్యుల అలసటను తగ్గిస్తుంది, ఐసీజ్ ఫ్లోరసెన్స్ ఇమేజింగ్ -- రక్తప్రసరణను రియల్‌టైమ్‌లో చూడడానికి ఉపయోగపడుతుంది, ముఖ్యంగా వాస్క్యులర్ న్యూరోసర్జరీలో ఉపయోగకరం, ట్యూమర్ ఫ్లోరసెన్స్ -- ట్యూమర్ కణజాలాన్ని ఆరోగ్యకరమైన మెదడు కణజాలం నుండి వేరు చేయడంలో సహాయపడుతుంది, న్యూరో-ఆంకాలజీలో సురక్షితంగా గరిష్టంగా తొలగించేందుకు ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా డా. నవీన్ మెహ్రోత్రా (సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ ఉ స్పైన్ సర్జన్) మాట్లాడుతూ 3డి మరియు 4కే విజువలైజేషన్‌తో శస్త్రచికిత్స బృందం మొత్తం ప్రక్రియను అత్యంత స్పష్టంగా గమనించగలదు. అదనంగా, క్యూవ్ వి ఈ ఓ మైక్రో-ఇన్‌స్పెక్షన్ సాధనం ద్వారా దాగి ఉన్న శరీర నిర్మాణ భాగాలను కూడా చూడవచ్చు, దీని వల్ల శస్త్రచికిత్స భద్రత మరియు సంపూర్ణత మెరుగుపడుతుంది. నావిగేషన్ సపోర్ట్ మరియు రియల్‌టైమ్ డేటా కూడా ఖచ్చితత్వాన్ని పెంచుతాయి. కోబోటిక్ సాంకేతికత శస్త్రచికిత్స ఖచ్చితత్వం మరియు రోగుల ఫలితాలను మెరుగుపరచడంలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని పేర్కొన్నారు.డా. సి.హెచ్. గోపాల్ గారు (సీనియర్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్) ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ కు చెందిన న్యూరోసైన్సెస్ బృందం---డాక్టర్ మోహన శశాంక్ దీవి, డాక్టర్ వినోద్ కుమార్ మరియు డాక్టర్ నివేదిత సాయి చంద్ర పాల్గొని మాట్లాడుతూ మెరుగైన రోగి సంరక్షణ కోసం అత్యాధునిక సాంకేతికతలను మరియు సమష్టి కృషిని అవలంబించాలన్న ఆసుపత్రి దార్శనికతపై వారు తమ విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు.

## ఖాకీల మమకారం.. పోలీస్ స్టేషన్ నే పుట్టిల్లుగా!

**జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో అపూర్వ ఘట్టం**

**మహిళా కానిస్టేబుల్‌కు ఘనంగా సీమంతం**

**తండ్రి స్థానంలో నిలిచిన ఎస్‌హెచ్‌ఓ.. కుటుంబ సభ్యులుగా మారిన సిబ్బంది**





**జీడిమెట్ల: వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** అమ్మానాన్నల పేగుబంధం లేకపోయినా.. తోటి సిబ్బందే అన్నాచెల్లెళ్లుగా, పై అధికారి పెద్దదిక్కుగా మారి ఆ మహిళా కానిస్టేబుల్‌కు మాతృమూర్తి అయ్యే ఆనందాన్ని ద్విగుణీకృతం చేశారు. కన్నవాళ్లు లేని లోటు ఏమాత్రం తెలియకుండా, పుట్టింటి బాధ్యతను భుజానికెత్తుకుని పోలీస్ స్టేషన్‌నే వేదికగా మార్చి అత్యంత ఘనంగా ఆమెకు సీమంతం నిర్వహించారు. ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న కల్మషం లేని కరుణను, ఆత్మీయతను చాటిన ఈ అపూర్వ ఘట్టం జీడిమెట్ల పోలీస్ విధులు నిర్వర్తిస్తున్న సవిత కానిస్టేబుల్‌కు తల్లిదండ్రులు చిన్నప్పుడే దూరమయ్యారు. ఇటీవల ఆమె గర్భం దాల్చారు.

×సాధారణంగా కన్నవాళ్లు ఉంటే బిడ్డకు ఎంతో అల్లారుముద్దుగా, బంధుమిత్రుల నడుమ ఘనంగా సీమంతం జరిపిస్తారు. కానీ, తనకు ఆ భాగ్యం లేదని ఆమె మనసులో ఉన్న చిన్న బాధను గ్రహించిన జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ (రాూ) గడ్డం మల్లేశ్ గొప్ప చొరవ తీసుకున్నారు. స్టేషన్‌నే ఆ మహిళా కానిస్టేబుల్ కు పుట్టిల్లుగా మార్చారు. తానే స్వయంగా ఓ తండ్రి పాత్రను పోషించి, వేడుకకు

**పోలీస్ స్టేషన్ లోనే పండుగ వాతావరణం..**

తోటి మహిళా పోలీసు సిబ్బందితో పాటు స్టేషన్‌లోని అధికారులంతా ఒకే కుటుంబంగా మారారు. హోదాలను పక్కనపెట్టి ఒక్కటయ్యారు. పోలీస్ స్టేషన్ లోనే పసుపు, కుంకుమ, పూలు, పండ్లు , చీర గాజులు, స్వీట్లు అన్నీ తీసుకొచ్చి పండంటి బిడ్డకు జన్మనివ్వాలని హారతులతో పాటు ఆశీస్సులు అందించి.. అంగరంగ వైభవంగా సీమంతం వేడుకను నిర్వహించారు. కన్నవాళ్లు ఉంటే ఏ విధంగా చేస్తారో, అంతకంటే మిన్నగా, అద్భుతంగా ఈ వేడుకను జరిపించారు. మహిళా సిబ్బంది అంతా ఆమెకు పూలు పెట్టి, గాజులు తొడిగి ఆశీర్వదించారు.

**కదిలించిన ఎస్‌హెచ్‌ఓ (రాూ) గడ్డం మల్లేశ్ గొప్ప మనసు:**

నిత్యం నేరాలు, కేసుల విచారణలు, శాంతిభద్రతల పరిరక్షణతో బిజీగా ఉండే పోలీసులు.. తమ తోటి సిబ్బంది కోసం ఒక కుటుంబంలా మారి ఇలాంటి వేడుక నిర్వహించడం అని అందరి హృదయాలను హత్తుకుంది. "బాస్ అంటే కేవలం ఆజ్ఞలు జారీ చేసేవారే కాదు.. కష్టసుఖాల్లో అండగా నిలిచే కుటుంబ పెద్ద" అని ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేశ్ నిరూపించారు. కన్నవాళ్లు లేని లోటును పూడ్చుతూ, కానిస్టేబుల్ మనసుకు కొండంత అండగా నిలిచిన జీడిమెట్ల పోలీసు సిబ్బంది పట్ల స్థానికులు ప్రశంసల జల్లు కురుస్తోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794